క్లుప్తంగా

హరిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిశ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి హరిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 13వ వార్డులో ఇంటింటా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణం, పచ్చదనం మనందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఎండీ ఖయ్యూమ్, గుండు ప్రవీణ్, ఆర్‌పీ వసంత, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లోకి ప్రవేశించొద్దనడం సరికాదు



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

మోత్కూరు : విద్యార్థి సమస్యలపై శ్రమిస్తున్న విద్యార్థి సంఘాలను, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న మీడియాను విద్యా సంస్థలోకి అనుమతి లేదని ప్రభుత్వం కొత్త నిబంధన పెట్టడం సరికాదని ఎన్ఎస్‌యూఐ మండల నాయకుడు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే జీవో రద్దు చేయాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవి, సామేల్, మహేష్, కిట్టు, రాహుల్, పరమేష్ ఉన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

మోటకొండూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, బాలకృష్ణ, ఉదయ్, కృష్ణ, నరేష్ ఉన్నారు.

సాహిత్యం ప్రజల పక్షపాతిగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరిలక్ష్మి

మోత్కూరు : సాహిత్యం ప్రజల పక్షపాతిగా, ప్రజా సమస్యలను ప్రతిబింబించే విధంగా ఉండాలని రచయితలు, కవులు ఆ దిశగా రచనలు చేయాలని రిటైర్డ్ హెచ్ఎం యాదగిరిలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రలంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రజా భారతి సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్నెల పందిరి సాహిత్య కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కవులు, రచయితలు తమ రచనలలో ప్రజా సమస్యలే కవితా వస్తువులుగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాభారతి సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు, ప్రధాన కార్యదర్శి గుమ్మడెల్లి వెంకన్న, ఉపాధ్యక్షులు వారాల యాదగిరి, తొగిటి మనోహరాచారి, మర్రి జయశ్రీ, బోళ్ల హన్మంతు, రాంప్రసాద్, ఉప్పలయ్య, రాజు, వెంకన్న, యాకస్వామి, మనోహర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన నారసింహ హోమం



హోమం నిర్వహిస్తున్న ఆలయ పూజారులు

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం సుదర్శన నారసింహ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు విశ్వక్సేన ఆరాధన, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బెజుగం సంతోష్, నంగునూరి ప్రభాకర్, కృష్ణమూర్తి, పులిగిల్ల నర్సింహులు, బల్ల భద్రినారాయణ, మహిళలు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

యాదగిరిగుట్ట : బిడ్డలకు తల్లి పాలే శ్రేయస్కరమని జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మాస్ మీడియా డిప్యూటీ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముర్రు పాలలో విటమిన్ ఏ, సీ, డీ, ఈ, కే ప్రొటీన్స్, మినరల్స్, కొవ్వు, చక్కర పదార్థాలు ఉంటాయన్నారు. అనంతరం ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. ర్యాలీలో పీహెచ్ఎన్ రాణి, సూపర్‌వైజర్ సత్యవతి, సీహెచ్ఓ వెంకటయ్య, ఏసీడీఎస్ సూపర్ వైజర్ జంగమ్మ, లక్ష్మి, ఏఎన్ఎం పాల్గొన్నారు.



మోటకొండూర్ : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, అంగన్‌వాడీ టీచర్లు



యాదగిరిగుట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, హెల్త్ అధికారులు

ఆలేరురూరల్ : పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని సీడీపీఓ ప్రాజెక్ట్ అధికారి చంద్రకళ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది, సూపర్‌వైజర్లు ఐసీడీఎస్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిపాలు నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉమారాణి, ఆండాలు, పెద్దిలక్ష్మి, బాలమణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే శిశువుకు ఆరోగ్యం

వలిగొండ : తల్లిపాలతోనే పుట్టిన శిశువుకు ఆరోగ్యం అని జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వైద్య సిబ్బందిచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. శిశువు పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టించాలన్నారు. అనంతరం కుటుంబ నియంత్రణ చేయించుకున్న మహిళలకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ వైద్యాధికారి యశోద, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ జ్యోతి, అశ్విన్, భరత్‌కుమార్, ఉదయ్‌కిరణ్, వైద్యసిబ్బంది, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పుట్టిన బిడ్డకు గంట వ్యవధిలో తల్లి ముర్రిపాలు పెట్టడం ఎంతో శ్రేయస్కరమని భువనగిరి ఐసీడీఎస్ సీడీపీఓ రేఖల స్వరాజ్యం అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఆమె ప్రారంభించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మ, నర్మద, వైదేహి, నాగమణి, పద్మ ఉన్నారు.

గుండాల : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఐసీడీఎస్ కార్యకర్తలు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తాండ్ర అమరావతి ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణులకు, తల్లులకు తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సీడీపీఓ జ్యోష్న, డాక్టర్ హైమావతి, డాక్టర్ నిరోషా, డాక్టర్ శ్రీవేణి, సూపర్‌వైజర్లు షమీమ్, యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : పట్టణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ శైలజ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత, ఏపీఎం రాంప్రసాద్, అశోక్, అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

మోటకొండూర్ : పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా నేటి నుంచి 7వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించి తల్లి పాల విశిష్టతను ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, హెఈఓ ప్రవీణ్, నర్సయ్య, యాకయ్య, సుగుణ, అంజయ్య, అంగన్‌వాడీ టీచర్‌లు శోభ, అనురాధ, భాగ్య లక్ష్మి, సిద్దమ్మ, వసంత, పద్మ, రాధిక, రాణి ఉన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, శారద, బిస్మిల్లా, సరోజన ఉన్నారు.

రాజాపేట : తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని మండల వైద్యాధికారి డాక్టర్ సుప్రియ, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య, ఆశకార్యకర్తలు, రాజాపేట సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో మంగళవారం తల్లి పాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ జంగమ్మ, ఏఎన్ఎం, ఆశకార్యకర్త పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తల్లి పాలే బిడ్డకు శ్రేష్టమని అంగన్‌వాడీ టీచర్ జయశ్రీ అన్నారు. మంగళవారం మండలంలోని మర్యాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో పావని, శాంతి, ఫాతిమా, సనాబేగ, లావణ్య, సంధ్య, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



రామన్నపేటలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు



వలిగొండ : వేములకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలి

యాదగిరిగుట్ట : దివ్యాంగుల పింఛన్ రూ.3,016 నుంచి రూ.6వేలకు పెంచాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో దివ్యాంగుల పోరాటం సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. వికలాంగుల సంరక్షణపై ప్రభుత్వానికి పట్టింపు లేదని, గత నాలుగు నెలల క్రితం దివ్యాంగులకు రూ.వెయ్యి పింఛన్ అదనంగా పెంచామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం అది నేటికి అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యాదగిరిగుట్ట మీద ఔట్ సోర్సింగ్‌లో వికలాంగులకు అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ధర్నాలో ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్, వికలాంగుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

ఘనంగా సీత్లా భవానీ పండుగ

బొమ్మలరామారం : మండలంలోని లక్ష్మీతండాలో మంగళవారం సీత్లా భవానీ (దాటుడు) పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీత్లా భవానీకి సంప్రదాయ వస్త్రాలను ధరించిన యువతులు నైవేద్యం సమర్పించారు. అనంతరం తండా వాసులు సామూహిక వనభోజనాలకు వెళ్లారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ భీమానాయక్, కిషన్‌నాయక్, రాములు, హరిసింగ్‌నాయక్, బద్రునాయక్, రాంచందర్ నాయక్ పాల్గొన్నారు.



సీత్లా భవానీ పండుగలో పాల్గొన్న గిరిజనులు

ఇస్మాయిల్ మృతికి ప్రముఖుల నివాళి



భువనగిరి : ఇస్మాయిల్ సంతాప సభలో పాల్గొన్న జడ్జీలు, న్యాయవాదులు

భువనగిరి : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్ సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో మంగళవారం భువనగిరి కోర్టు ఆవరణంలో ఆయన మృతి పట్ల బార్ అసోసియేషన్, ఐలు ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా జడ్జీలు మారుతిదేవి, మురళీ మనోహర్, దశరథ రామయ్య, నాగేశ్వరరావు, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, బార్ అసోసియేషన్ నాయకులు బుచ్చిరెడ్డి, దామోదర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, బాబురావు, కేశవరెడ్డి ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. వారిలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, నాయకులు నర్సింహ్మా, అనురాధ, నర్సింహ, వెంకటేశ్వర్లు, కమలాకర్ తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ : భువనగిరికి చెందిన న్యాయవాది ఇస్మాయిల్ గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో మంగళవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, జాయింట్ సెక్రటరీ జెల్ల రమేష్, ట్రెజరర్ మహిపాల్‌రెడ్డి, లైబ్రరీయన్ జక్కర్తి శేఖర్, మహిళా ప్రతినిధులు స్వాతి, జ్యోతి, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, వెంకటాచలపతి, శ్రీనివాస్, వేణు, మోహన్, తదితరులు ఉన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని ఆరెగూడెంలో శ్రీ వైష్ణోదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులుకు నోట్ పుస్తకాలు, అంగన్‌వాడీ కేంద్రానికి గ్యాస్‌స్టవ్‌ను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కళమ్మ, ఉపసర్పంచ్ వంగూరి శ్రీశైలం, ఫౌండేషన్ చైర్మన్ పన్నాల రవీందర్‌రెడ్డి, శివప్రసాద్, లింగస్వామి తదితరులున్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన మండల పరిధిలోని తూప్రాన్‌పేట గ్రామానికి చెందిన పగడాల నర్సింహ, ముద్దం అండాలు, ఏనుగు పుల్లారెడ్డి, చిలుక సునందలకు మంజూరైన రూ.లక్షా 50వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మంగళవారం పట్టణంలో బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, సర్పంచ్ చక్రం జంగయ్య, మాజీ సర్పంచ్ అల్మాసిపేట కిష్టయ్య, ఉపసర్పంచ్ ఏనుగు బాలమణి, మాధవరెడ్డి, వార్డు మెంబర్లు లింగస్వామి, నాగమణిసతీష్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి



భూదాన్‌పోచంపల్లి : పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసారం నరేందర్‌రెడ్డితో పాటు కేసారం శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, వెంకట్‌రెడ్డి, జనార్దన్, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్నె రజిత మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి అనిల్‌కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నరహరి, సామెల్, కుమార్, గంగాధర్, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భువనగిరి : అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు అన్నారు. మంగళవారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఎం కేసీఆర్‌కు పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం స్థానిక హెడ్ పోస్టాఫీస్‌కు వెళ్లి పోస్ట్‌బాక్స్‌లో కార్డులను వేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేష్, కార్యదర్శి కె నర్సింహాచారి, కూరెళ్ల మల్లేశం, మడికొండ మల్లేశం, వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న జర్నలిస్టు నాయకులు

గాలికుంటు వ్యాధి నివారణపై అవగాహన



యాదగిరిగుట్ట రూరల్ : గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారులు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మాసాయిపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణపై పశు వైద్యాధికారులు మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో ఆవులకు, గేదెలకు ఈ వ్యాధులు ఎక్కువగా సోకుతాయని, అవి రాకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వంటేరు సువర్ణ, పాల సంఘం చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, పశువైద్యాధికారి శివరామకృష్ణ, బండకింది కృష్ణ, కల్లెం బాబురావు, గోపాలమిత్ర నర్సింహ పాల్గొన్నారు.

దత్తాయపల్లిలో..

మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా సుశీల రవీందర్, డాక్టర్ జనార్దన్, శ్రీనివాస్‌రావు, సిబ్బంది శేఖర్, రాఘవేందర్, శంశోద్దీన్, గోపాలమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో మంగళవారం పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన 150పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. అలాగే ముద్ద చర్మం వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావుల మల్లేష్, ఎంపీటీసీ కొర్న నరేష్, ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, పాల సంఘం చైర్మన్ మధుకర్‌రెడ్డి, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ యాకూబ్, బీపీ ప్రవీణ్, గోపాలమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండలంలోని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి అనిల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని డి.రేపాకలో 61పశువులకు, 101గేదెలకు టీకాలు వేసినట్లు వైద్యాధికారి తెలిపారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

ఆత్మకూరు(ఎం) : అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. మంగళవారం మండలంలోని కూరెళ్లలో కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారకస్థూపాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో యాదయ్య, రాములు, అంజయ్య, బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతిని మండల కేంద్రంలో సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కాల్కురి రాంచంద్రం, భిక్షపతి, కృష్ణయ్య, వెంకటేశం, నర్సింహ, శంకరయ్య పాల్గొన్నారు.

భూ పోరాటాలకు సిద్ధం కావాలి

భువనగిరిటౌన్ : భూములను పేదలకు పంచిన భూ పోరాటాల స్ఫూరి దాత కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో పేదలు వ్యవసాయ కూలీలు, కూలీ, భూమి పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ శాసనమండలి సభ్యుడు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సుందరయ్య భవన్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింహ, బాలరాజు, అనురాధ, ముత్యాలు, కృష్ణ, లతీఫ్, అంజిరెడ్డి, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కాచం కృష్ణమూర్తి వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆనంద్, హనుమంతు, సోములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డీసీసీ పదవి ఇవ్వాలని వినతి



ఠాక్రేకు వినతిపత్రం అందజేస్తున్న మల్లేశ్‌యాదవ్

భూదాన్‌పోచంపల్లి : తనకు డీసీసీ పదవి ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను కలిసి వినతిపత్రంతో పాటు తన బయోడేటాను అందజేశారు. అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశకుమార్‌గౌడ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్‌ను కలిసి విన్నవించారు. ఆయన వెంట బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, రాఘవరెడ్డి, మోహన్‌రెడ్డి, అంజయ్య, పట్టణ అధ్యక్షుడు లవకుమార్, రమేశ్, సర్పంచ్ లింగస్వామి, సాయిరాం ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు హుండీ ఆదాయం లెక్కింపు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మల్లాపురం గ్రామంలో గల దేవానాయక్ స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని నేడు (బుధవారం) లెక్కించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గల హుండీలను ఈనెల 4న శుక్రవారం ఉదయం 10గంటలకు లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆలయ ధర్మకర్తగా అవకాశం కల్పించాలి

ఆత్మకూరు(ఎం) : వలిగొండ మండలంలోని వేములకొండ శ్రీమత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం ధర్మకర్తగా అవకాశం కల్పించాలని మండలంలో లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దుర్గం యాదమల్లు మంగళవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని కలిసి కోరారు. తాను ఇప్పటి వరకు ఎటువంటి పదవులను ఆశించలేదన్నారు.

పాత బిల్లు ఇవ్వకుండానే కొత్త టెండర్లు

యాదగిరిగుట్ట : ప్రభుత్వం నర్సరీలో మొక్కల పెంపకానికి సంబంధించి మున్సిపాలిటీ పరిధిలో 2021-22కు సంబంధించిన మెయింటనెన్స్ బిల్లును చెల్లించకుండానే కొత్త టెండర్లు వేశారని అస్మిత సమభావన సంఘం మహిళలు మంగళవారం ఆరోపించారు. తాము గుండ్లపల్లిలోని నర్సరీలో మొక్కల పెంపకం చేసినప్పటికీ బిల్లులు చెల్లించలేదని, తమకు బిల్లులను ఇవ్వాలని సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు కొత్త టెండర్లతో మహిళా సంఘాలను ఏర్పాటు చేశారని, ప్రభుత్వం వెంటనే బకాయి బిల్లును చెల్లించాలని కోరారు.

అక్రమ కట్టడం తొలగించిన అధికారులు

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలోని 7వ వార్డు మంతపురిరోడ్డులో ఓ ఇంటి నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి వెనక భాగంలో పిల్లర్లతో నిర్మాణం చేపట్టడంతో మున్సిపల్ కమిషనర్ చక్రపాణి మంగళవారం పోలీస్ బందోబస్తు పెట్టి జేసీబీతో పిల్లర్లను తొలగించారు. రెండు సార్లు నోటీసులు ఇచ్చి రెండు నెలలు గడిచినా ఇంటి యజమాని పట్టించుకోలేదని అధికారులు తెలిపారు.

డిఫెన్స్ వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా మత్స్యగిరి

మోత్కూరు : డిఫెన్స్ వినియోగదారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా మున్సిపాలిటీకి చెందిన అన్నందాసు మత్స్యగిరి మంగళవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు గుమిడెల్లి పరుశరాములు ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

ఆధునిక విధానాలు అవలంబించాలి

బొమ్మలరామారం: రైతులు వరి సాగులో ఆధునిక విధానాలు అవలంబించాలని డీఏఓ అనురాధ అన్నారు. మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలో మంగళవారం వరి నాట్లను పరిశీలించి మాట్లాడారు. సాగు ఖర్చులు తగ్గించుకునేందుకు వరిసాగులో వెదజల్లే విధానాన్ని పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ రిటైర్డ్ ఏస్ఈ మహేందర్ జన్మదినం సందర్భంగా రైతులతో కలసి వరినాట్లు వేశారు. కార్యక్రమంలో ఏఓ పద్మ, ఏఈఓ రఫీ, రైతు రాజారెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

మణిపూర్ హింసపై శాంతి ర్యాలీ

సంస్థాన్ నారాయణపురం : మణిపూర్‌లో జరిగిన హింసపై క్రైస్తవుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో జేబీ డేవిడ్‌రాజ్, సాల్మన్, సాగర్, మార్క్, దశరథ, దేవ ఉన్నారు.

భట్టి విక్రమార్కను కలిసిన రేషన్ డీలర్లు

భువనగిరి : సీఎల్‌పీ నేత భట్టి విక్రమార్కను మంగళవారం రేషన్ డీలర్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 3నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రేషన్‌డీలర్లకు గౌరవ వేతనం లేదా క్వింటాకు రూ.300ల కమీషన్ ఇచ్చే విషయంపై ప్రతిపాదించాలని వినతిపత్రం అందజేశారు. ఆయనను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ కుడుదల నగేష్, రేషన్ డీలర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మన్నె యాదగిరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, కోశాధికారి ఉమా సుదర్శన్‌రెడ్డి, భువనగిరి అధ్యక్షుడు మహేష్, రమేష్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు వర్క్‌బుక్స్ అందజేత

గుండాల : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించడానికి తెలుగు, ఆంగ్లం, గణితం వర్క్‌బుక్స్‌ను మంగళవారం మండల వనరుల కేంద్రంలో ఉపాధ్యాయులకు సీఆర్‌పీ లింగయ్య అందజేశారు. అదే విధంగా ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన రాగి జావా, బెల్లాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెద్దపడిశాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అండెం శ్రీనివాస్‌రెడ్డి, గుండాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మాధవరెడ్డి, ఉపాధ్యాయులు పి.రాములు, వంశీమోహన్, సీఆర్‌పీ బసవలింగం, శోభన్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ

ఆలేరురూరల్ : పట్టణంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రాగిజావ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సూరేపల్లి నారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులకు అల్పాహారం సమయంలో రాగిజావ అందించడం ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, శ్యామ్‌సుందరి, కోటగిరి శేఖర్, హరినాథ్‌రెడ్డి, సోమరాజు, మురళి, కాజాఅలీ, నవీన్, సాంబశివ, విజయలక్ష్మి కవిత, స్వరూపరాణి, మీరా, విద్యార్థులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా నాగచందర్

మోటకొండూర్ : మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణ సంఘం మండల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జంపాల నాగచందర్, ఉపాధ్యక్షుడిగా నిలుగొండ అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా బొల్లెపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా జంపాల ఆత్మారాం, కార్యదర్శిగా జంపాల మహేష్, కార్యవర్గ సభ్యులుగా జంపాల శ్రీనివాస్, నాగయ్య, భాస్కర్, నరేష్, కిరణ్, శ్రీనివాస్, మొగులయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డికి సన్మానం

వలిగొండ : మండలంలోని కంచనపల్లి నుంచి భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి వరకు గల మట్టి రోడ్డును బీటీరోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మంగళవారం కంచనపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలుసం రమేష్, పెద్దిటి సత్తిరెడ్డి, శంకర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.